సాక్షి వైఎస్ఆర్ జిల్లా

శనివారం । 26 । జూలై । 2025



గాడి తప్పిన వైవీయూ పాలన

కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం లో ఏడాదిగా రెగ్యులర్ వైస్ చాన్సలర్, రెగ్యులర్ రిజిస్ట్రార్ లేకపోవడంతో పాలన గాడి తప్పింది. -8లో



నకిలీ పట్టాల ముఠా అరెస్ట్

బద్వేలు కేంద్రంగా మరోసారి నకిలీ పట్టాల తయారీ ముఠా గుట్టురట్టు అయింది. నకిలీ పట్టాల తయారీలో ప్రమేయం ఉన్న 10 మందిని పోలీసులు అరెస్టు చేశారు. -8లో

గరిష్టం/కనిష్టం
32.4/25.8

వాతావరణం

జిల్లాలో శుక్రవారం 25.8 - 32.4 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 2.5 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

-కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

ఆరు మండలాల్లో వర్షం



కడప అగ్రికల్చర్: అల్పపీడనం కారణంగా జిల్లా లో ఆరు మండలాల్లో వర్షం కురిసింది. ఇందులో భాగంగా కలసపాడులో 4.2 మి.మీ, బి.కోడూ రులో 3.4, కాశినా యన 3, బద్వేలు 1.4, బి.మఠంలో 1 మిల్లీమీ టర్ల వర్షపాతం నమోదైంది.

దరఖాస్తుల ఆహ్వానం

కడప ఎడ్యుకేషన్: వైఎస్సార్ కడప జిల్లాలోని గవర్నమెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లల్లో పని చేస్తున్న వ్యాయాయ ఉపాధ్యా యులు 2025–26 నుంచి 2026–2027 వార్షిక సంవత్సరానికి గాను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ(అండర్–14, అండర్–17) పోస్టు(ఎ స్‌జీఎఫ్)నకు ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసు కోవాలని డీఈఓ షేక్ షంషుద్దీన్ తెలిపారు. ఆగస్టు 4వ తేదీలోపు కడప డీఈఓ కార్యాల యంలో ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

ఇంటర్ ఆర్‌జేడీగా సురేష్‌బాబు

కడప ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ విద్యామం డలి కడప ఎఫ్ఏసీ ఆర్‌జేడీగా కర్నూలు జిల్లా డీఐఈఓగా పని చేస్తున్న సురేష్‌బాబును నియ మిస్తూ ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కడప ఆర్‌జేడీగా పని చేస్తున్న శ్రీని వాసులు జూన్ 30వ తేదీన ఉద్యోగ విరమణ పొందారు. దీంతో కడప ఆర్‌జేడీగా కర్నూలు జిల్లా డీఐఈఓగా పని చేస్తున్న సురేష్‌బాబును నియమించారు. ఆయన నేడో, రేపు బాధ్య తలు చేపట్టనున్నట్లు తెలిసింది.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



జమ్మలమడుగులో పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ అశోక్‌కుమార్

జమ్మలమడుగు: ఆగస్టు 1న ముఖ్యమంత్రి చం ద్రబాబునాయుడు జమ్మలమడుగు నియోజక వర్గం పర్యటనకు వస్తున్నారని సమాచారం రావడంతో జిల్లా అధికారులు ఏర్పాట్లను పరిశీ లించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ శ్రీధర్ చెరకూరి పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో కొన్ని ప్రాం తాలతోపాటు పాలిటెక్నికల్ కాలేజీని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ నిర్మాణం తోపాటు బహిరంగ సభకు సంబంధించిన ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలోని సభా భవనం లో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావే శానికి పత్రికా విలేకరులను ఎవ్వరిని అనుమ తించలేదు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి, ఆర్డీఓ సాయిశ్రీ, జాన్ ఇర్విన్, కడప కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ మనోజ్‌రెడ్డి, వివిధ శాఖ లకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

జర్మనీలో నర్సింగ్ ఉద్యోగం



కడప రూరల్: ఎస్సీ, ఎస్టీ నర్సింగ్ మహిళలకు జర్మన్ భాషలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారిత ఉప సంచాలకులు కె.సరస్వతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. జర్మనీ దేశంలో అధిక సంఖ్యలో ఉన్న వృద్ధుల అవస రాలకు తగ్గట్టుగా నర్సులు లేనం దున, అక్కడి ప్రభుత్వం మన దేశం లోని వివిధ రాష్ట్రాల నుంచి నర్సు లను నియమించే ప్రయత్నం చేస్తోం దన్నారు. నర్సింగ్ కోర్సు చేసి ఆ రం గంలో ప్రావీణ్యం పొందిన వారికి జర్మనీ వం టి దేశాలలో అధిక వేతనాలతో ఉద్యోగ భద్రత అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ సంస్థలు నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన వారికి శిక్షణ కల్పిస్తున్నట్లు పేర్కొ న్నారు. రాష్ట్రంలోని మూడు కేంద్రాలలో ఒక్కో కేంద్రం ద్వారా 50 మంది మహిళలు చొప్పున (25 మంది ఎస్సీలు, 25 మంది ఎస్టీలు) మొత్తం 150 మందికి జర్మన్ భాషలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 8–10 నెలల పాటు (బీఎస్సీ/జీఎన్ఎం) నర్సింగ్‌లో డిగ్రీ కలిగిన ఎస్సీ ఎస్టీ మహిళా యువతకు ఉచిత వసతితో కూడిన శిక్షణ ఇస్తామని తెలి పారు. విశాఖ, గుంటూరు, తిరుపతి కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఎస్సీ ఎస్టీ మహిళలకు 35 ఏళ్ల వయసు మించకూడ దన్నారు. బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి, రెండు సంవత్సరాల క్లినికల్ అనుభవం ఉండాలని తెలిపారు. జిల్లాలో అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను స్కాన్ చేసి డీఎస్‌సీడబ్ల్యూఈఓ టీపీటీ ఆట్ ది రేట్ ఆఫ్ జీమెయిల్ డాట్ కామ్‌కు పంపాలన్నారు. హార్డ్ కాపీలతో చిత్తూరు జిల్లాలోని కొత్త కలెక్టరేట్ అంబేడ్కర్ భవన్‌లో జిల్లా షెడ్యూల్ సంక్షేమ సాధికారత శాఖను కలవాలని సూచించారు.

ఖనిజం దోపిడీ.. ఏదీ కట్టడి

- అక్రమ మైనింగ్ కేరాఫ్ వేముల
- కోట్ల విలువైన నిక్షేపాలు బహిరంగ దోపిడీ
- ఎన్సీఎల్టీ ద్వారా కొనుగోలు చేసిన బెరైటీస్ అపహరణ
- ఎంబసీ గ్రూపు ఫిర్యాదు పట్టించుకోని అధికార యంత్రాంగం
- చర్చనీయాంశంగా సీఎంకు ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి ఫిర్యాదు
- అక్రమార్కులంతా తెలుగు తమ్ముళ్లే
- మీడియా ఘోషిస్తున్నా స్పందన కరువు



టిఫెన్ కంపెనీ ప్రాంగణంలో నిల్వ ఉన్న బెరైటీస్ ఖనిజం (ఫైల్)



సాక్షి ప్రతినిధి, కడప: వేముల కేంద్రంగా బెరైటీస్ నిక్షే పాల దోపిడీ బహిరంగంగా కొనసాగుతోంది. ఎలాం టి అనుమతులు లేకుండా యథేచ్ఛగా అక్రమ మైనిం గ్‌కు పాల్పడుతున్నారు. ఎన్సీఎల్టీ ద్వారా వేలంలో కొనుగోలు చేసి నిల్వ ఉంచిన కోట్లాది రూపాయల విలువైన ఖనిజం సైతం అపహరణకు గురైంది. ఏడా దిగా అక్రమార్కులకు అడ్డూ అదుపు లేదు. ఈ విష యాలపై మీడియా ఘోషించినా జిల్లా యంత్రాంగా నికి చీమ కుట్టినట్లు కూడా లేదు. కనీస విచారణ చేప ట్టలేదు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేయడంతో.. మొత్తం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. తెలుగు తమ్ముళ్ల వింత చేష్టలు, వికృత వైఖరి కారణంగా టీడీపీ పరువు ప్రతిష్ట దిగజారిపోతున్న వైనాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లడం చర్చనీయాంశమైంది.

లీజు అనుమతులు ఉన్నా..
అక్రమార్కుల కనుసన్నుల్లోనే

వేముల, వేంపల్లె మండలాల్లో ఏడాదిగా అక్రమ మై నింగ్ యథేచ్ఛగా సాగుతోంది. లీజు అనుమతులు ఉన్న వారైనా సరే.. అక్రమార్కుల కనుసన్నుల్లోనే మైనింగ్ నిర్వహించాలనే నిబంధనలు కూడా తెరపైకి వచ్చాయి. అక్రమ మైనింగ్ ద్వారా ఆదాయం గడిం చడం ఒక మార్గమైతే.. దౌర్జన్యం, దోపిడీలతో కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. 50 టన్నుల సామర్థ్యంతో తరలించే 20 లారీల ద్వారా సుమారు రూ.10 కోట్ల విలువైన నిల్వ ఉన్న బెరైటీస్ ఖనిజాన్ని దోచుకెళ్లారు. ఇలాంటి దుశ్చర్యలు మునుపెన్నడూ లేవు. సంక్రాంతి పండుగ సందడిలో అదును చూసి లూటీ చేశారు. నేషనల్ కంపెనీ ఆఫ్ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ) నుంచి వేలంలో ఎంబసీ గ్రూపు కొనుగోలు చేసింది. టిఫెన్ బెరైటీస్ కంపెనీ ప్రాంగణంలో నిల్వ ఉంచిన దాదాపు 3,500 టన్నులు దోచుకున్నారు.



సీఎం చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి (ఫైల్)


బీటెక్ రవి డైరెక్షన్‌తోనే...

ఎన్సీఎల్టీ ద్వారా వేలంలో ఎంబసీ గ్రూపు కొనుగోలు చేసిన బెరైటీస్ ఖనిజం దోపిడీ వెనుక పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి ఉన్నారని, ఆయన డైరెక్షన్‌లోనే టీడీపీ నేతలు పార్థసారథిరెడ్డి, మబ్బుచింతపల్లె శ్రీనాథరెడ్డి కొల్లగొట్టారని అప్పట్లో ఆ సంస్థ ప్రతినిధిగా రామ లింగారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల నుంచి ఎలాంటి చర్యల్లేవు. కం పెనీ స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు బిగించు కుంటున్న నేపథ్యంలో.. పార్థసారథిరెడ్డి సోదరుడు శేషారెడ్డి వాహనాల్లో వెళ్లి కెమెరాలు బిగిస్తున్న వారిని సైతం బెదిరించారు. ఇవన్నీ మీడియాలో ప్రముఖంగా ప్రచురితమైనా కనీస చర్యలు తీసుకో వాలనే స్పృహ అధికారులకు లేకపోయింది. తాజాగా ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి గురువారం సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేయడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. టీడీపీ పరువు ప్రతిష్టను ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి కాపాడుతు న్నారని ఆ పార్టీ సీనియర్లు కొందరు వ్యాఖ్యా నిస్తుంటే, మరికొందరు అక్రమార్కులంతా తెలుగు తమ్ముళ్లే కదానని హెద్దేవా చేస్తుం డడం గమనార్హం.

వ్యవస్థలు నిర్వీర్యం కావడం వల్లే...

వ్యవస్థలు తనంతట తానుగా రాజ్యాంగానికి లోబడి వ్యవహరిస్తే, చట్టం తన పని తాను చేసుకుపోతుంది. అప్పుడే కొంతలో కొంతైనా ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణగా నిలుస్తోం ది. వ్యవస్థలు నిర్వీర్యం అయితే దౌర్జన్యపరులదే రాజ్యం, దోపిడీ దారులదే భోజ్యం అన్నట్లుగా ఉం డిపోతుంది. సీసీ కెమెరాలు బిగిస్తుంటే టిఫెన్ బెరై టీస్ ప్రతినిధులను పేర్ల శేషారెడ్డి అండ్‌కో బెదిరిం పులకు పాల్పడుతూ, తలకాయలు తీస్తామంటూ హెచ్చరికలు చేసినప్పుడే స్పందించాల్సి ఉంది. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదు. ఆ తర్వాత రూ.10 కోట్ల విలువైన బెరైటీస్ ఖనిజం లూటీ తెరపైకి వచ్చింది. టీడీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఇలాంటి దుశ్చర్యలు తెరపైకి వచ్చాయి. ఈ మొత్తం వ్యవహారంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి, పార్థ సారథిరెడ్డి, శ్రీనా థరెడ్డి పేర్లు ప్రముఖంగా ప్రచా రంలోకి వచ్చాయి. అప్పట్లోనే నష్ట నివారణ చర్యలు చేపట్టింటే కొంతలో కొంతైనా అధికార పార్టీకి ప్రయోజనంగా నిలిచేది. టీడీపీ ఎమ్మెల్సీ ఫిర్యాదుతో రాష్ట్ర వ్యాప్తం గా మరోమారు ఈ వ్యవహారం వెలుగు చూసింది.

నిమ్మకు నీరెత్తినట్లుగా మైనింగ్ శాఖ



వేముల, వేంపల్లె మండలాల్లో అక్రమ మైనింగ్ యథేచ్ఛగా కొనసాగుతుండటం, ఈ కారణంగా చోటుచేసుకున్న బ్లాస్టింగ్‌లో అయ్యవారిపల్లెకు చెం దిన రామచంద్ర మృతి చెందిన వైనం వెలుగు చూసిన సందర్భంలో కూడా మైనింగ్‌శాఖతోపాటు కలెక్టర్ కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిం చారు. ఎన్సీఎల్టీ ద్వారా వేలంలో కొనుగోలు చేసిన బెరైటీస్ ఖనిజం పల్వరైజింగ్ మిల్స్‌కు తరలించి సొమ్ము చేసుకున్నారని ఫిర్యాదు చేశారు. ఆ దిశగా కూడా కనీస విచారణ చేపట్టలేదు. ఆయా మిన రల్స్ కంపెనీల్లో ఉన్న స్టాకు ఎంత? ఎవరి మైనింగ్ నుంచి ఎంత మోతాదులో తీసుకువచ్చారన్న విష యంపై రికార్డులను పరిశీలిస్తే లూటీ వ్యవహారం నిగ్గుతేల్చే అవకాశం ఉండేది. అలాంటి చర్యలు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం ఏమాత్రం చొరవ చూపలేదు. ఎమ్మెల్సీ ఫిర్యాదుతోనైనా జిల్లా అధికార యంత్రాంగం పనితీరులో మార్పు లభి స్తుందా? అక్రమార్కులను కట్టడి చేయనున్నారా? అపారమైన ఖనిజ నిక్షేపాలు కాపాడనున్నారా? ఇలాంటి ప్రశ్నలను విశ్లేషకులు సంధిస్తు న్నారు. ఏమేరకు చర్యలు తీసుకుం టారో వేచి చూడాల్సిందే!

ఈ–నామ్ ఎందుకు అమలు చేయడం లేదు?

- కష్టపడి పండించిన పంటకు ప్రతిఫలం అందాలి
- రైతు సంఘాలు ఏర్పాటు చేయండి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



పులివెందుల వ్యవసాయ మార్కెట్‌లో చీనీ కాయల గ్రేడింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

పులివెందుల: పులివెందుల మార్కెట్ యార్డులో ఈ నెలలోనే ఈ–నామ్(జాతీయ వ్యవసాయ మార్కెట్) వ్యవస్థను తీసుకొస్తామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. రైతులు పండించిన ఉత్పత్తు లను మరింత మెరుగైన ధరకు విక్రయించేందుకు ఈ–నామ్ వ్యవస్థలో అవకాశం ఉంటుందని పేర్కొ న్నారు. కలెక్టర్ శుక్రవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా పులివెందుల వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చీనీ పంటకు అందుతున్న ధరలు, మార్కెట్‌లో ఎదుర్కొంటున్న సమస్యలు, సంబంధిత అంశాలపై రైతులతో చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లా డుతూ రైతులు ఎంతో కష్టపడి పండించే చీనీ పంట ఏడాదిలో రెండు దఫాలు మాత్రమే చేతికి అందుతుం దని, అలాంటి పంటకు సరైన ధర అందేలా సంబం ధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశిం చారు. రైతులు పండించే పంటకు గ్రేడింగ్ చేసేందుకు రైతులతో సమావేశాలు నిర్వహించి వారిని సం ఘటితం చేసి ఎఫ్‌పీఓలను ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. పులి వెందుల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇప్పటి వరకు గ్రేడింగ్ చేయకపోవడం, చీనీ పంట ధరలను ప్రదర్శించకపోవడం, కంప్యూటరైజ్ చేయకపోవడం, సంబంధిత అంశాలకు సంబంధించి మార్కెట్ శాఖ అధికారులపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.

పారదర్శకతతో వ్యాపారం జరగాలి

హమాలీలకు ఎంత ఖర్చవుతుంది, రైతులకు నగ దును ఆన్‌లైన్ ద్వారా లేక క్యాష్ రూపంలో అందిస్తు న్నారా, పారదర్శకత రాకపోతే బయటి నుంచి ట్రేడర్లు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని, కమీషన్ ఏజెంట్లు నియమ నిబంధనలకు లోబడి పని చేయా లన్నారు. పులివెందుల మార్కెట్ యార్డులో ఈ–నామ్ వ్యవస్థను తీసుకొచ్చి ఆన్‌లైన్ ద్వారా వ్యాపారం జరి గేలా, ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాలలో చీనీ పంట ధరలను డిజిటల్ సైన్ బోర్డుల ద్వారా ప్రదర్శించేలా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారదర్శ కతతో వ్యాపారం చేయడం ద్వారా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి ట్రేడర్లు వచ్చి కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతారన్నారు. ఈ దిశగా మార్కెటిం గ్ శాఖ పని చేయాలని సూచించారు. ప్రధానంగా రైతులను సంఘటితం చేసేందుకు వ్యవసాయ సం బంధిత అధికారులతో సమన్వయం చేసుకుని ముం దుకు వెళ్లాలని ఆదేశించారు. కార్యక్రమంలో మార్కె టింగ్ శాఖ జేడీ రామాంజనేయులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవి చంద్రబాబు, పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, మార్కెటింగ్ శాఖ డీడీ లావణ్య, ఏడీ ఆజాద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో చీనీ కాయల ధర పతనం

- ఇలాగైతే ఆత్మహత్యలే శరణ్యం
- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి రైతుల మొర



ఎర్రబల్లె చెరువు రైతుల సమస్యలను వింటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల: కూటమి అధికారంలోకి వచ్చాక చీనీ కాయల ధరలు పతనమయ్యాయని, చేసిన అప్పు లకు వడ్డీలు పెరిగి ఆత్మహత్యలే శరణ్యమని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి రైతులు మొర పెట్టుకున్నారు. శుక్రవారం పట్టణంలోని భాకరాపురంలో ఉన్న తన స్వగృహంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలకు సంబంధించిన అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా కొంత మంది చీనీ రైతులు ఎంపీని కలిసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో టన్ను చీనీ కాయలు రూ.20 వేలకు మించి ధరలు పలకలేదని, గత ప్రభుత్వంలో టన్ను చీనీ కాయలు రూ.50 వేల నుంచి రూ.60 వేల ధరలు ఉండేవని, ప్రస్తుతం ఎం దుకు రేటు పతనమవుతుందో అర్థం కాలేని పరిస్థి తిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న దళారులు వేరే ఊరి నుంచి వచ్చే వ్యాపారు లను రానివ్వకుండా అడ్డుపడి వీరు ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగుతోందన్నారు. ఇతర వ్యాపార స్తులు వస్తే కొద్దిగా రేటు పలికే అవకాశం కూడా ఉం దని వారిని ఎందుకురానివ్వలేదో అర్థం కావడం లేదన్నారు. దీనికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్పం దిస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఉపయోగ పడే విధంగా చీనీ మార్కెట్‌ను నిర్మించడం జరిగింద న్నారు. జగనన్న ప్రత్యేకంగా ఈ ప్రాంత చీనీ, అరటి రైతుల కోసం దృష్టి పెట్టి.. కోల్డ్ స్టోరేజీను కూడా నిర్మించడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం దాన్ని కూడా వినియోగంలోకి తీసుకరాలేకపోయిం దన్నారు. మీ సమస్యను ప్రభుత్వం, అధికారుల దృ ష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

ఎర్రబల్లె చెరువుకు అదనపు మోటార్లతో నీరు వదలాలి

ఎర్రబల్లె చెరువుకు రెండు మోటార్లతో నీళ్లు పంపిం గ్ చేస్తున్నారని, ఐదు రోజులైనా చెరువులో ఉన్న గుంతలు కూడా నిండలేదని, పంపు హౌస్ వద్ద అదనంగా రెండు మోటర్లు బిగించి నీటిని వద లాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని మండల రైతులు కోరారు. అలా చేస్తే బోర్లలో నీళ్లు పెరిగే అవకాశం ఉందన్నారు. దీనికి ఎంపీ స్పందిస్తూ అధి కారులతో మాట్లాడి మీ సమస్యను పరిష్కరించేలా చూస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎ స్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

గండి క్షేత్రం.. సప్తవర్ణ శోభితం

- నేడు తొలి శనివారోత్సవం
- భారీగా తరలిరానున్న భక్తులు
- ప్రత్యేక ఏర్పాట్లు



విద్యుద్దీపాలంకరణలో కాంతు లీనుతున్న గండి క్షేత్రం



గండి వీరాంజనేయస్వామి మూలవిరాట్

చక్రాయపేట: ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి విద్యుత్ వెలుగులతో విరాజిల్లుతోంది. మిరుమిట్లు గొలిపే దీప కాంతులు మైమరిపిస్తున్నాయి. గండిలో శ్రావణ మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నేడు తొలి శ్రావణ మాస శనివారోత్సవం జరగనుంది. ఇం దుకోసం ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా విద్యుద్దీ పాలతో అలంకరించారు. ఆవరణలో పలు దేవతా మూర్తుల డిజిటల్ కటౌట్లు ఏర్పాటు చేశారు. దీంతో ఆలయం సప్తవర్ణ శోభితంతో ప్రకాశిస్తోంది. శ్రీవీ రాంజనేయస్వామి దర్శనం కోసం భక్తులు భారీగా తరలిరానున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలు గకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. రాత్రి భక్తుల కాలక్షేప నిమిత్తం హరిక థలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు వారు చెప్పారు.

ప్రత్యేక అలంకరణ

శ్రావణ మాస శనివారం సందర్భంగా మూలవర్లుకు ప్రత్యేక పూల అలంకరణ చేస్తున్నట్లు ఆలయ ప్రధాన, ఉపప్రధాన అర్చకులు కేసరి, రాజారమేష్ తెలిపారు. శ్రావణ శనివారాల్లో ఎలాంటి అభిషే కాలు, వాహన పూజలు ఉండవని వారు చెప్పారు. శనివారం ఉదయం 3.30 నుంచి 4 గంటల వరకు సుప్రభాతం, 4 నుంచి 4.30 వరకు అభిషేకం, 4.30 నుంచి 5 వరకు అలంకరణ, అనంతరం భక్తులకు స్వామి దర్శనం ఉంటుందని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహానైవేద్యం, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

పటిష్ట బందోబస్తు

ఉత్సవాల సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్కే వ్యాలీ సీఐ ఉలసయ్య, ఎస్సై రంగా రావు తెలిపారు. తొలి శనివారం సందర్భంగా ముగ్గురు ఎస్సైలు, 90 మంది పోలీసులను బందోబ స్తుకు నియమించడం జరిగిందన్నారు. ఉత్సవాల్లో ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతం గా నిర్వహించేలా చర్యలు చేడతామని చెప్పారు. భక్తుల రద్దీని బట్టి ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని చెప్పారు. ఉత్సవాల ప్రశాంత నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ఉత్సాహంగా ఫుట్‌బాల్ పోటీలు

కడప వైఎస్ఆర్ సర్కిల్: నగరంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. శుక్రవారం నగర శివార్లలోని డాక్టర్ వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్‌లో జోనల్ స్థాయి జూనియర్ బాలికల ఫుట్‌బాల్ పోటీ లను స్పోర్ట్స్ స్కూల్ ప్రత్యేక అధికారి జగన్నాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీ సత్య సాయి వర్సెస్ కడప జట్ల మధ్య జరి గిన మొదటి మ్యాచ్‌ను ప్రారంభించడం జరిగింద న్నారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానం గా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేనియల్ ప్రదీప్, కడప ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్ర టరీ సుధీర్, డాక్టర్ వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ ఫుట్ బాల్ కోచ్ హరి, సిబ్బంది పాల్గొన్నారు.



ఫుట్‌బాల్ క్రీడాకారులతో నిర్వాహకులు

గాడి తప్పిన వైవీయూ పాలన

- రెగ్యులర్ అధికారి లేక ఇష్టారాజ్యం
- మహిళా అధ్యాపకుల మధ్య దూషణల పర్వం
- ఒకరిపై ఒకరు అధికారులకు ఫిర్యాదు


యోగివేమన విశ్వ విద్యాలయ ముఖచిత్రం

సాక్షి టాస్క్‌ఫోర్స్ : రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన విశ్వవిద్యాలయాలకు తలమానికంగా నిలుస్తూ వచ్చిన యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రతిష్ట మసకబారేలా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఏడాది పూర్తయినా రెగ్యులర్ వైస్ ఛాన్సలర్, రెగ్యులర్ రిజిస్ట్రార్లు లేకపోవడంతో పాలన గాడితప్పింది. దీంతో విశ్వ విద్యాలయంలో గందరగోళ పరిస్థితులు నెలకున్నాయి. అధ్యాపకులు పని లేక ఒకరిపై ఒకరు దూషణల పర్వం కొనసాగిస్తూ విశ్వ విద్యాలయ ప్రతిష్టను మంట కలుపుతున్నారు. మరోవైపు చిరుద్యోగులకు వేతనాలు అందక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా 2006 మార్చిలో పురుడు పోసుకున్న యోగి వేమన విశ్వ విద్యాలయం అనతి కాలంలోనే అద్భుతమైన ఫలితాలను సాదిస్తూ ఖ్యాతి అర్జించింది. న్యాక్ ఎ గ్రేడ్ సాధించడంతో పాటు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్‌లో టాప్100లో నిలిచింది. ఇంతటి ప్రతిష్ట కలిగిన విశ్వ విద్యాలయానికి రెగ్యులర్ అధికారులను నియమించకపోవడంతో పాలన గాడి తప్పి ఇష్టారాజ్యంగా తయారైంది. గత ఏడాది రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్‌ను కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే బలవంతంగా రాజీనామా చేయించిన సంగతి తెలిసింది. అనంతరం ఆచార్య పణితి ప్రకాష్‌బాబును ప్రభుత్వం నియమించినా మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. అప్పటి నుంచి రెగ్యులర్ వైస్ ఛాన్సలర్, రెగ్యులర్ రిజిస్ట్రార్లు లేక పాలన పూర్తి స్థాయిలో గాడి తప్పింది. తాజాగా విశ్వ విద్యాలయంలోని ఓ ఆర్ట్స్ విభాగంలో ఇద్దరు మహిళా ఆచార్యులు మధ్య దూషణల పర్వం జరగడమేగాక ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకునే దాకా వెళ్లింది. ఆచార్యలమన్న స్థాయి మరిచి వర్ణించిలేని పదాలతో దూషణకు దిగడంతోపాటు ప్రిన్సిపాళ్లకు ఫిర్యాదుల మోత మోగించినట్లు తెలిసింది. కొందరు సంఘాల నాయకులు ఇరువర్గాలకు వత్తాసు పలుకుతూ మరోవైపు రాజీ కార్యక్రమాలకు పాల్పడుతూ బోధనను గాలికి వదిలి రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నట్లు చర్చ సాగుతోంది. దీంతోపాటు సైన్సు విభాగానికి చెందిన ఒక యువ అచార్యుడిపై గతంలో వచ్చిన ఆరోపణల నేపథ్యంలో శుక్రవారం కమిటీ విచారణను చేపట్టింది. మరోవైపు చిరుద్యోగులకు వేతనాలు అందించడంలో మీన మేషాలు లెక్కిస్తున్నారు. జులై 25వతేదీ వస్తున్నా జూన్ నెల వేతనాలు వేయకపోవడంతో చిరుద్యోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దీంతోపాటు విశ్వవిద్యాలయంలో సక్రమంగా సమయ పాలన పాటించడం లేదు. అన్ని శాఖలో బయోమెట్రిక్, ఫేషియల్ రికగ్నైజేషన్ విధానం అములు చేస్తుండగా.. వైవీయూలో మాత్రం లేకపోవడంతో ఆచార్యులు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది చర్చ సాగుతోంది. వైవీయూలో దాదాపు పది విభాగాల్లో విద్యార్థులు లేకపోవడంతో లక్షల్లో వేతనాలు తీసుకునే అచార్యులు ఖాళీగా కూర్చొంటున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. న్యాయ కళాశాలలు, బీఈడీ కళాశాలల్లో అవినీతి బాగోతాలను విద్యార్థి సంఘాలు ఎత్తి చూపుతుండడంతో విశ్వవిద్యాలయం అట్టుడకుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెగ్యుర్ అధికారులను నియమించి విశ్వ విద్యాలయ ఖ్యాతిని కాపాడాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. వైవీయూ వీసీ అల్లం శ్రీనివాసులు వివరణ కోరగా కెమిస్ట్రీ అచార్యుడిపై గతంలో వచ్చిన ఫిర్యాదు మేరకు కమిటీ వేసి విచారణ చేయించామన్నారు. దీంతోపాటు ఆర్ట్స్ విభాగంలో మహిళా అచార్యులు దూషణల పర్వంపై మాట్లాడగా నాకు సమాచారం తెలిసింది...విచారిస్తామన్నారు. కిందిస్థాయి ఉద్యోగుల జీతాల విషయమై మాట్లాడుతూ ప్రభుత్వం బడ్జెట్ తక్కువగా ఇస్తుందని దీంతో వన్‌బై జీతాలను ఇస్తున్నామని తెలిపారు.

ఆగస్టు 15 నాటికి బంగారు కుటుంబాల దత్తత


మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ అదితిసింగ్

కడప సెవెన్‌రోడ్స్ : జిల్లాలో ఆగస్టు 15వ తేదీ నాటికి బంగారు కుటుంబాల దత్తత పూర్తికావాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఆదేశించారు. రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి పీ4 ఐయాం మార్గదర్శి, బంగారు కుటుంబాల దత్తత అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమావేశం అనంతరం జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ జిల్లాలో పి4 ఐ యామ్ మార్గదర్శి కార్యక్రమం పక్కాగా అమలు జరగాలన్నారు. అలాగే బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శుల ఎంపిక పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభల్లో పీ4 ఐ యామ్ మార్గదర్శి కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలు, ప్రైవేటు కంపెనీలు సిఎస్ఆర్ ఫండ్ ని పి4కు అనుసంధానం చేసి, బంగారు కుటుంబాలు అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచన మేరకు షార్ట్ టర్మ్, మీడియం, లాంగ్ టర్మ్ ప్రణాళిక రూపొందించుకొని మార్గదర్శులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ హజ్రతయ్య, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నాటుసారా రహిత జిల్లాగా వైఎస్సార్ కడప

కడప సెవెన్‌రోడ్స్ : వైఎస్సార్ కడప జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ప్రకటించారు. కలెక్టరేట్‌లో జిల్లా ప్రొహిబిషన్ - ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో శుక్రవారం నాటుసార నిర్మూలనా కార్యక్రమం నవోదయం 2.0పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేశారన్నారు. జిల్లాలో ఎక్కడా నాటుసారా తయారీ, అమ్మకాలు, ఎటువంటి కేసులు గానీ నమోదు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని స్పష్టం చేశారు. సారా వృత్తిలో ఉన్న వారిని గుర్తించి ప్రత్యామ్నాయ ఉపాధి ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ జిల్లాలో ఐడీ లిక్కర్ (అక్రమ స్వేదన మద్యం) పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించడం జరిగిందని, ఏ కేటగిరీలో 1 గ్రామం, బి కేటగిరిలో 8 గ్రామాలు, సి కేటగిరిలో 1 గ్రామాన్ని గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో 18 గంజాయి కేసుల్లో 62 మంది అరెస్టు చేసి 29 కేజీల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. అలాగే వారికి సంబంధించిన 17 వెహికల్స్ సీజ్ చేశామని తెలిపారు. అనంతరం నాటు సారా రహిత జిల్లా పోస్టర్ ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్‌తోపాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవ వధువు ఆత్మహత్య

ప్రొద్దుటూరు క్రైం : పెళ్లైన మూడు రోజులకే నవ వధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ప్రొద్దుటూరులో చోటుచేసుకుంది. ప్రొద్దుటూరు భగత్‌సింగ్ కాలనీకి చెందిన కడప మహబూబ్‌చాంద్ (18) గురువారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. త్రీటౌన్ పోలీసుల వివరాల మేరకు.. కొర్రపాడు రోడ్డులోని భగత్‌సింగ్‌కాలనీ రెండో వీధికి చెందిన గౌస్‌బాషా కొన్నేళ్ల నుంచి కువైట్‌లో ఉంటున్నాడు. ఆయన కుమార్తె మహబూబ్‌చాంద్‌ను మైదుకూరు మండలంలోని చౌటపల్లెకు చెందిన దావూద్ హుసేన్‌ పీర్‌కు ఇచ్చి ఈ నెల 22న ప్రొద్దుటూరు ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో వివాహం జరిపించారు. 23న ఖాజీపేటలోని షాదీఖానాలో వలీమా జరిగింది. అదే రోజు రాత్రి వధూవరులిద్దరూ ప్రొద్దుటూరుకు వచ్చారు. 23న రాత్రి వధువు మహబూబ్‌చాంద్, ఆమె భర్త, కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా భోజనం చేసింది. 24న ఉదయం భర్త దావూద్ హుసేన్ పీర్ పని ఉందని చెప్పి మైదుకూరు రోడ్డుకు వెళ్లాడు. ఈ క్రమంలో కొంతసేపటి తర్వాత ఇంట్లోకి వెళ్లిన మహబూబ్‌చాంద్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకుంది. ఆమె తల్లి ఫైరోజ్ బెడ్‌రూం వద్దకు వెళ్లి పిలవగా కుమార్తె పలకలేదు. దీంతో బంధువులు తలుపులు విరగొట్టి లోపలికి వెళ్లగా అప్పటికే ఉరేసుకుంది. కాగా మహబూబ్‌చాంద్‌కు ఇష్టం లేని పెళ్లి చేయడంతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.

కడుపునొప్పితో బాధ పడుతోంది..

మహబూబ్‌చాంద్ కొన్నేళ్ల నుంచి కడుపు నొప్పితో బాధపడుతోందని, చాలా హాస్పిటళ్లలో చూపించినా నయం కాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో మళ్లీ కడుపునొప్పి వస్తుందని భయపడి ఆమె ఉరేసుకున్నట్లు పోలీసులకు వారు ఫిర్యాదు చేశారు. తల్లి ఫైరోజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

వయోజనులను అక్షరాస్యులుగా చేయడమే లక్ష్యం

- 7 నుంచి ఉల్లాస్ శిక్షణా తరగతులు
- జాయింట్ కలెక్టర్ అదితిసింగ్


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ అదితిసింగ్

కడప సెవెన్‌రోడ్స్ : జిల్లాలోని వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకోవాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. ఉల్లాస్ పథకంపై శుక్రవారం తన చాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశంలో ఆమె మాట్లాడారు. 2029 నాటికి వంద శాతం అక్షరాస్యత సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. 15–59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి చదువు ఆపేసిన, చదువుకోని పెద్దలను గుర్తించి అందరినీ అక్షరాస్యులుగా మార్చాలన్నారు. ప్రాథమిక, డిజిటల్, ఆర్థిక విద్యను అందించడమే పథకం ఉద్దేశమన్నారు. నిరక్షరాస్యులను గుర్తించేందుకు డీఆర్‌డీఏ క్లస్టర్ కో ఆర్డినేటర్, మెప్మా ఆర్పీలు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ ఆధ్వర్యంలో సర్వే చేపడుతున్నామన్నారు. ఆగస్టు 7వ తేదీ నుంచి ఫిబ్రవరి వరకు వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తరగతులు పూర్తిచేసుకున్నవారికి వచ్చే మార్చిలో అసెస్‌మెంట్ టెస్ట్ నిర్వహిస్తామని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన వారికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారా సర్టిఫికెట్లు అందజేస్తామని వివరించారు. ఈ సమావేశంలో వయోజన విద్య డీడీ ఎంవీ.సుబ్బారెడ్డి, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

ఏసీఏ అండర్–16 మల్టీ డే మ్యాచ్‌లు ప్రారంభం


యూహాస్ (5 వికెట్లు) | హర్ష (88 పరుగులు) | షారూఖ్ అక్తర్ (60 పరుగులు) | నేత్రానంద (4వికెట్లు)

కడప వైఎస్ఆర్ సర్కిల్ : ఏసీఏ అండర్–16 మల్టీ డే మ్యాచ్‌లు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజున శుక్రవారం కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో అనంతపురం–కర్నూలు జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన అనంతపురం జట్టు బ్యాటింగ్ ఎంచుకుని తొలి ఇన్నింగ్స్‌లో 59.2 ఓవర్లలో 210 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని ఆదినారాయణ రెడ్డి 30 పరుగులు, కిరణ్ కుమార్ 31 పరుగులు చేశారు. కర్నూలు జట్టులోని యూహాస్ అద్భుతంగా బౌలింగ్ చేసి ఐదు వికెట్లు తీయగా, వివేక్ 2 వికెట్లు తీశాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్నూలు జట్టు 29 ఓవర్లకు ఆరు వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. జట్టులోని రోహిత్ గౌడ్ 19, కెవీ.ఓంకార్ 18 పరుగులు చేశారు. అనంతపురం జట్టులోని సంతోష్ రెండు, టి.కిరణ్‌కుమార్ రెండు వికెట్లు తీశారు. దీంతో తొలిరోజున ఆట ముగిసింది.

వైఎస్ఆర్ఆర్ ఏసీఏ క్రికెట్ స్టేడియంలో......

వైఎస్ఆర్ఆర్ ఏసీఏ క్రికెట్ స్టేడియంలో జరిగిన మరో మ్యాచ్‌లో చిత్తూరు–నెల్లూరు జట్లు తలపడ్డాయి. ముందుగా టాస్ గెలిచిన చిత్తూరు జట్టు బ్యాటింగ్ ఎంచుకుని తొలి ఇన్నింగ్స్‌లో 76.3 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని హర్ష 88 పరుగులు, మహ్మద్ షారుఖ్ అక్తర్ 60 పరుగులు, విజె నోయల్ 58 పరుగులు చేశారు. నెల్లూరు జట్టులోని నేత్రానంద 4, సుకాంత్ 3 వికెట్లు, తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు 21 ఓవర్లలో వికెట్ కోల్పోయి 70 పరుగులు చేసింది. దీంతో తొలి రోజు ఆట ముగిసింది.

నకిలీ పట్టాల తయారీ ముఠా గుట్టురట్టు

- 13 మందిపై కేసు నమోదు
- 10 మంది అరెస్టు
- భారీగా నకిలీ ఇంటి పట్టాలు, పాస్ పుస్తకాలు, సీళ్లు స్వాధీనం


నిందితుల వివరాలను వెల్లడిస్తున్న మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్

బద్వేలు అర్బన్ : వైఎస్సార్ కడప జిల్లాలోని బద్వేలు కేంద్రంగా మరోసారి నకిలీ పట్టాల తయారీ ముఠా గుట్టురట్టు అయింది. ఓ మహిళ తన పేరిట తయారు చేయించిన నకిలీ ఇంటి పట్టాను మరో మహిళకు అమ్మడం ద్వారా నకిలీదిగా గుర్తించిన గోపవరం తహసీల్దారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అర్బన్ పోలీసులు నకిలీ పట్టాల తయారీలో ప్రమేయం ఉన్న 13 మందిపై కేసు నమోదు చేసి 10 మందిని అరెస్టు చేశారు. భారీగా నకిలీ ఇంటి పట్టాలు, పాస్ పుస్తకాలు, సీళ్లు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం అర్బన్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను మైదుకూరు డీఎస్పీ జి.రాజేంద్రప్రసాద్ వివరించారు. పట్టణంలోని మార్తోమానగర్‌కు చెందిన దాసరిరత్నమ్మ అనే మహిళ మడకలవారిపల్లె గ్రామ పొలం సర్వే నంబర్ 1012 లోని మూడు సెంట్ల విస్తీర్ణంలోని బీ7 ప్లాట్‌ను పట్టణంలోని శివానగర్‌లో నివాసం వుండే తోడేటి రమణమ్మకు విక్రయించింది. అయితే సదరు పట్టా నకిలీదిగా గుర్తించిన రమణమ్మ గోపవరం తహసీల్దారు త్రిభువన్‌రెడ్డికి ఫిర్యాదు చేయగా ఆయన స్పందించి ఈ నెల 19న బద్వేలు అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఎఫ్ఐఆర్ నంబర్ 251/2025 కింద కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు. తొలుత నకిలీ పట్టా తయారు చేసేందుకు సహకరించిన మార్తోమానగర్‌కు చెందిన పొట్టిపాటి ప్రసాద్, పొట్టిపాటి జయపాల్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా సుమిత్రానగర్‌కు చెందిన వీఆర్ఓ రామాంజుల ఓబులేసు అలియాస్ కుమార్ ద్వారా నకిలీ పట్టా తయారు చేసినట్లు గుర్తించారు. కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా గోపవరం మండలం ప్రాజెక్టుకాలనీకి చెందిన బాబురావు, బద్వేలు మండలం బయనపల్లె గ్రామానికి చెందిన భాస్కర్‌ల సహకారంతో నకిలీ పట్టాను తయారు చేసినట్లు కుమార్ అంగీకరించారు. ఆ మేరకు వారిని అదుపులోకి తీసుకుని మరింత లోతుగా విచారించడంతో పాటు శివాలయం రోడ్డులో కుమార్ అద్దెకు తీసుకున్న ఇంటిలో తనిఖీలు నిర్వహించగా భారీగా అనుబంధ పత్రాలు, ఇంటి డీకేటీ పట్టాలు, నకిలీ పాస్ పుస్తకాలు, సీళ్ళు లభ్యమయ్యాయి. వారి వద్ద తరుచూ ఇంటి పట్టాలు, పాస్ పుస్తకాలు తయారు చేయించేందుకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న సుమిత్రానగర్‌కు చెందిన రవిశంకర్, గూడెం గ్రామానికి చెందిన చిన్నసుబ్బయ్యలతో పాటు నకిలీ సీళ్లు తయారు చేస్తున్న కడప ఆజాద్‌నగర్‌కు చెందిన బాబు ప్రింటింగ్ ప్రెస్ యజమాని షేక్‌బాబ్జాన్, నకిలీ పాస్ పుస్తకం తయారు చేయించుకున్న కాశినాయన మండలం రెడ్డికొట్టాలు గ్రామానికి చెందిన అన్నపురెడ్డి శ్రీనివాసులును అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో మరో ముగ్గురు పరారయ్యాయరని, విచారణలో మరికొందరి పేర్లను గుర్తించామని, వారిని అరెస్టు చేస్తామని తెలిపారు. నిందితుల వద్ద నుంచి వివిధ మండలాల తహసీల్దారు కార్యాలయాల 46 సీళ్లు, 96 వ్యవసాయ డి.నమూనా పత్రాలు, 280 ఇంటి స్థలాల డీకేటీ పట్టాలు, 28 అనుబంధ పత్రాలు, 70 పట్టాదారు పాసుపుస్తకాలు, 35 పొజిషన్ సర్టిఫికెట్లతో పాటు ఒక ప్రింటర్‌ను, రబ్బర్ సీళ్లు తయారు చేసే యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులను కోర్టు ఎదుట హాజరుపరిచారు. సీఐ రాజగోపాల్, ఎస్ఐలు సత్యనారాయణ, కె.జయరామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె నుంచి.. ఎస్‌బీ ఏసీపీగా..

వేంపల్లె యువకుడి ఘనత


పోలీస్ కమిషనర్ సీపీ రాజశేఖర్‌బాబును కలిసిన ఏసీపీ భానుప్రకాష్‌రెడ్డి(ఫైల్)

వేంపల్లె : పల్లెలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన వారిలో అతడు ఒకరయ్యారు. కష్టపడి చదివిన ఆయన నేడు ఉన్నత స్థాయి అధికారిగా బాధ్యతలు చేపట్టి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. అతడే వేంపల్లెకు చెందిన నర్రెడ్డి భానుప్రకాష్‌రెడ్డి. విజయవాడలో ఎస్‌బీ ఏసీపీగా శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు.

వీరపునాయునిపల్లె మండలం గోనుమాకులపల్లెకు చెందిన నర్రెడ్డి గంగాధర్‌రెడ్డి, అమరావతి(టీచర్) దంపతులకు ఇద్దరు కుమారులు. తమ పిల్లలను చదివించుకునేందుకు 20 ఏళ్ల కిందట గోనుమాకులపల్లె నుంచి వేంపల్లెకు వచ్చారు. వీరి కుమారుడైన నర్రెడ్డి భానుప్రకాష్‌రెడ్డి వేంపల్లె జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలురోన్నత పాఠశాలలో 6, 7వ తరగతులు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు శ్రీచైతన్య పాఠశాలలో చదివారు. తిరుపతి శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి తంజావూరులో బీటెక్ డిగ్రీ పూర్తిచేశారు. చదువు పూర్తయిన తర్వాత ఆయా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగిగా పనిచేస్తూనే గ్రూపు–1కు సిద్ధమవుతూ వచ్చారు. ఈ క్రమంలో 2018లో గ్రూపు–1 టాపర్‌గా నిలిచి గ్రేహౌండ్స్ డీఎస్పీగా ఎంపికయ్యారు. అప్పటి నుంచి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన దశలవారీగా ఉన్నతోద్యోగాలకు ఎంపికవుతూ వచ్చారు. తాజాగా విజయవాడ కమిషనరేట్‌లో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించారు. వేంపల్లెకు చెందిన వ్యక్తి ఏసీపీగా బాధ్యతలు స్వీకరించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇద్దరు బిడ్డల్లో ఒకరు బ్యాంకులో, మరొకరు ఏసీపీగా ఉద్యోగాలు చేయడంతో గంగాధర్‌రెడ్డి, అమరావతి దంపతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మైనర్ బాలిక కేసు దర్యాప్తు దశలో ఏమీ చెప్పలేం

కడప అర్బన్: గండికోటలో మైనర్ బాలిక హత్య కేసు దర్యాప్తు దశలో ఏమీ చెప్పలేమని, కేసును వీలైనంత తొందరగా ఛేదిస్తామని డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ తెలిపారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ గండికోట మైనర్ బాలిక కేసు కాస్త సమయం పడుతుందని, సెల్ టవర్ ఆధారంగా 350 మందిని గుర్తించామన్నారు. అదే రోజు పక్కనే ఉన్న గ్రామంలో ఒక జాతర జరిగిందన్నారు. రెండు సెల్ టవర్లు ఒకే ప్రాంతంలో ఉండడంతో ఆ ప్రాంతంలో 300 మందిని విచారించామని, మిగిలిన 50 మందిని విచారించాల్సి ఉందన్నారు. గత పది రోజులుగా 10 మంది అధికారులు అదే కేసుపై సీరియస్‌గా ఉన్నారన్నారు. గండికోట ప్రాంతంలో మైనర్ పిల్లలకు గదులు ఇవ్వకుండా పకడ్బందీగా చెప్పడం జరిగిందన్నారు. టూరిస్ట్ ఔట్ పోస్ట్ లో తనిఖీలు కంటిన్యూగా ఉంటాయన్నారు. మైనర్లు ఒంటరిగా గండికోట ప్రాంతానికి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వ స్థలాల కబ్జా


వేమకుంటలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి

సాక్షి టాస్క్‌ఫోర్స్ : బి.కోడూరు మండలంలో ప్రభుత్వ భూములు బడా నాయకుల అడ్డాగా మారాయి. ఆక్రమణకు గురి కాకుండా ఉండేందుకు ఒక పక్క రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి చోద్యం చూస్తున్నారు. దీంతో ఆక్రమణదారుల అగడాలకు అడ్డూ అదుపూ లేకుండాపోయింది. ముఖ్యంగా బి.కోడూరు మండలం మున్నెల్లి, కామకుంట, ఐత్రంపేట గ్రామపొలాలకు మంచి రేట్లు పలుకుతుండటంతో ఆక్రమణదారుల కన్ను పడింది. వంకలు, వాగులను వదలకుండా ఆక్రమిస్తున్నా గ్రామ స్థాయి రెవెన్యూ అధికారులు కిమ్మకుండిపోతున్నారు. కూటమి నేతలు గతంలో ఎన్నడూలేని విధంగా ఇష్టానుసారం ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటూ చదునుచేస్తున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. మండలంలోని కామకుంట పొలం సర్వే నెంబర్ 183/1, 183/2లలో, వేమకుంట పొలం సర్వే నెంబర్ 44లో ప్రభుత్వ భూమిని కొందరు అక్రమార్కులు ఇప్పటికే చదును చేసి పొలం చుట్టూ కంచె ఏర్పాటుచేశారు. ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని ఎంపీపీ, స్థానిక నాయకులు తెలిపారు. అధికారులు చొరవచూపి ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి పేదలకు పంచాలని మండల వాసులు కోరుతున్నారు.

ప్రధాన రహదారుల్లో ఈవీ చార్జింగ్ స్టేషన్లు

– రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి

రాజంపేట : ఏపీలో అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలు, ప్రధాన రహదారుల్లో ఈవీ చార్జింగ్ స్టేషన్లను ప్రణాళికబద్ధంగా ఏర్పాటుచేస్తామని భారీ పరిశ్రమల సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ హామీ ఇచ్చారని రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు వాహనాల కోసం ఫేమ్ పథకం కింద ఈవీసీఎస్‌లు తీసుకురానున్నట్లు చెప్పారన్నారు. ఇప్పటికే 494 ఫాస్ట్ ఈవీసీఎస్‌లు ఏర్పాటయ్యాయని, జూలై 1 నాటికి వాటిలో 95 అందుబాటులో వచ్చాయని కేంద్ర మంత్రి తెలిపారన్నారు. ఈవీసీఎల్ అభివృద్ధికి రూ.100 0కోట్లు కేటాయించాని, ఇప్పటికే రూ.912.50కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈవీసీఎస్‌లను మరింత వేగవంతం చేయడానికి పీఎం ఈ–డ్రైవ్ పథకం కింద కేంద్రం రూ.2 వేల కోట్లు కేటాయించిందన్నారు. ఏపీలో పబ్లిక్ ఈవీ చార్జింగ్ మౌలిక సదుపాయాల విస్తరణను వేగవంతం చేయడమే లక్ష్యంగా పాన్ ఇండియా పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద కేంద్ర మంత్రిత్వ శాఖ, అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ రంగం సంస్థలు, వాటి ప్రమేయం ద్వారా అమలుచేయడం జరుగుతుందని మంత్రి నుంచి జవాబు వచ్చిందని మేడా తెలియచేశారు.

వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని మండల పార్టీ కమిటీలను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రొద్దుటూరు మండల పార్టీ కమిటీ

అధ్యక్షులుగా ఎం.ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.బాబు, బి.భరత్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా టి.రమణ, ఎం.శ్రీనివాసులురెడ్డి, బి.సానారెడ్డి, ఎస్వీ.రమణారెడ్డి, కార్యదర్శులుగా చంద్రుడు, ఎన్.భాస్కర్, బి.వెంకట సుబ్బయ్య, మోషె, ఎం.శివారెడ్డిలతోపాటు 35 మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లను నియమించారు.

ప్రొద్దుటూరు మున్సిపల్ పార్టీ కమిటీ

అధ్యక్షులుగా బి.వంశీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా జి.ఆంజనేయులు, ఎ.సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శులుగా ఎన్.శివకుమార్ యాదవ్, టి.షేక్ గైబుషా, బి.సుబ్బరాయుడు, ఎం.రామచంద్రారెడ్డి, కార్యదర్శులుగా ఎన్.కిరణ్, ఎస్.గురవయ్య, టి.బాలగంగాధర్‌యాదవ్, షేక్ మహమ్మద్ ఇద్రిస్, ఎ.మోహన్‌కృష్ణతోపాటు 33 మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించారు.

రాజుపాలెం మండల పార్టీ కమిటీ

అధ్యక్షులుగా బి.వెంకట కొండారెడ్డి, ఉపాధ్యక్షులుగా వై.రమణారెడ్డి, డి.సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శులుగా జి.వెంకట సుబ్బారెడ్డి, సి.కొండారెడ్డి, ఎస్.రమణారెడ్డి, ఇ.శివానందకుమార్, కార్యదర్శులుగా ఎస్.భాస్కర్‌రెడ్డి, జి.భూపాల్‌రెడ్డి, ఎన్.రవీంద్రారెడ్డి, ఎన్‌బీ.యోగానందరెడ్డి, జి.సత్యబాబుతోపాటు 35 మందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించారు.

కమలాపురం నగర పంచాయతీ పార్టీ కమిటీ

అధ్యక్షులుగా సి.బాలగంగాధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.శ్రీనివాసులురెడ్డి, ఎస్.మహమ్మద్ సయ్యద్, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.కొండారెడ్డి, బి.దేవదానం, ఆర్‌వీ.నారాయణరెడ్డి, జి.గౌస్‌మున్నా, కార్యదర్శులుగా కె.ఖాజాహుస్సేన్, జె.సురేష్, పి.సురేష్‌రాజు, కె.సుధీర్, ఎస్.ఖాదర్‌హుస్సేన్, బి.మల్లికార్జునరెడ్డితోపాటు 14 మందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించారు.

మైదుకూరు మున్సిపాలిటీ పార్టీ కమిటీ

అధ్యక్షులుగా కేపీ లింగన్న, ఉపాధ్యక్షులుగా పి.నాగయ్య, ఎస్‌కే.మహబూబ్ షరీఫ్, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.ముజాఫర్, ఎస్.ఖాదర్‌బాషా, కె.మధుసూదన్‌రెడ్డి, బి.నాగేంద్రప్రసాద్, కార్యదర్శులుగా బి.శ్రీనివాసులు, ఎం.సుధాకర్‌రెడ్డి, జి.నారాయణ, కె.షామీర్, ఉప్పలపాటి కుమార్‌లతోపాటు 16 మందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించారు.

జమ్మలమడుగు రూరల్ పార్టీ కమిటీ

అధ్యక్షులుగా వి.విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా నక్కా నారాయణ, పి.రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా వి.సుధీర్‌రెడ్డి, వై.రామనాథరెడ్డి, ఎస్.శ్రీనివాసులు, ఆర్.చంద్రశేఖర్, కార్యదర్శులుగా జి.నగేష్, పి.శ్రీనివాసులు, డి.ప్రతాప్‌రెడ్డి, ఎస్.జగన్, ఎం.కుళ్లాయక్ నాయక్‌తోపాటు 35 మందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించారు.

ముద్దనూరు మండల పార్టీ కమిటీ

అధ్యక్షులుగా ఎన్.శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్.నాగలింగారెడ్డి, వి.చెన్నకేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా జి.రమణారెడ్డి, వి.శంకర్‌రెడ్డి, పి.సతీష్, జి.శ్రీకాంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కార్యదర్శులుగా తిరుమల్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, రఘు, వెంకటేశ్, వెంకటసుబ్బయ్యతోపాటు ఐదుగురిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించారు.

మైలవరం మండల పార్టీ కమిటీ

అధ్యక్షులుగా డి.మహేశ్వర్‌డడెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.నారాయణరెడ్డి, నక్కా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.వెంకట సుబ్బయ్య, సి.సుబ్బరాయుడు, ఎన్.రాము, జె.గురువేణు, కార్యదర్శులుగా ఇ.చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.సురేష్‌కుమార్‌రెడ్డి, ఎన్.అనిల్‌కుమార్, డి.పెద్దకుల్లాయప్ప, బి.తానా నాయక్‌తోపాటు 34 మందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించారు.

పెద్దముడియం మండల పార్టీ కమిటీ

అధ్యక్షులుగా ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్.వెంకటేశ్వరరెడ్డి, ఎ.విజయభాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా వి.పాప వీరారెడ్డి, సి.నాగేంద్రారెడ్డి, డి.రమణయ్య, కె.ప్రసాద్ రెడ్డి, కార్యదర్శులుగా ఎస్.చౌడయ్య, పి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంరామచంద్రారెడ్డి,పి.రాజేష్‌బాబు, ఎ.గోవిందరెడ్డితోపాటు 35 మందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించారు.

ఆర్ఎస్ కొండాపురం మండల పార్టీ కమిటీ

అధ్యక్షులుగా సి.నవజ్యోతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.వెంకట మోహన్‌రెడ్డి, కె.వినోద్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా జి.భాస్కర్‌రెడ్డి, కె.సత్యనారాయణరెడ్డి, ఆర్.నగేష్, వి.రవి, కె.రవి, కార్యదర్శులుగా హరినాథరెడ్డి, రామనాథరెడ్డి, సీవీ.ప్రతాప్‌రెడ్డి, నీలకంఠారెడ్డితోపాటు తొమ్మిది మందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించారు.

ఎర్రగుంట్ల మున్సిపల్ పార్టీ కమిటీ

అధ్యక్షులుగా వై.జయరామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్.కరీముల్లా, ఎం.కేశవకుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా వి.చెన్నకేశవరెడ్డి, షేక్ గౌస్, జి.ఓబుల్‌రెడ్డి, ఓ.సూర్య మోహన్‌రెడ్డి, జి.నరేంద్రారెడ్డి, కార్యదర్శులుగా ఎస్.మాబువలి, కె.ప్రభుదాస్, టి.రమణారెడ్డి, కె.చంద్రశేఖర్‌తోపాటు 12 మందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించారు.

ఎర్రగుంట్ల రూరల్ పార్టీ కమిటీ

అధ్యక్షులుగా టి.బాలయ్య, ఉపాధ్యక్షులుగా బి.రఘునందన్‌రెడ్డి, పి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులుగా కె.అజయ్ వీరారెడ్డి, ఎ.పార్వతీదేవి, సి.సంతోష్‌కుమార్, సీహెచ్ తారాచంద్రన్, సి.జగన్‌మోహన్‌రెడ్డి, కార్యదర్శులుగా పి.అలీ మహమ్మద్, ఎం.చైతు, ఆర్.రమణారెడ్డి, బి.శ్రీకాంత్‌రెడ్డిలతోపాటు 12 ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించారు.